# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూలై 23, 2025 | సంపుటి - 20 | సంచిక 192 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ధన్‌ఖర్ రాజీనామాకు
# రాష్ట్రపతి ఆమోదం



- పూర్తికాలం పదవిలో కొనసాగుతానని వెల్లడి
- అంతలోనే రాజీనామా చేయడంపై అనుమానాలు
- ధన్‌ఖడ్ స్థానంలో ఎవర్న చర్చ
- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి
- జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

2లో



# ఇడి విచారణకు సమయం కావాలి

### నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా

హైదరాబాద్ : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. 2లో

## ఆడబిడ్డల ఆత్మగౌరవానికి
# పెద్దపీట

### "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి, ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తోందని, వారు సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సగర్వంగా తలెత్తుకొని జీవించేలా అనేక సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి సంబరాలు"కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, వారి నాయకత్వాన్ని పటిష్టం చేయడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం, అయిదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఈ ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు.



రంగారెడ్డి : ఓవైపు గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూనే... మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని, ఎలాంటి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ మీకు ఇచ్చిన మాటను తప్పదని ఈ వేదిక ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతి సంవత్సరం వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు రూ.20వేల కోట్ల లోన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,ఇలా ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నామని,తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లకు పైగా ఇచ్చామని, శ్రీధర్ బాబు వివరించారుఇందిరా మహిళా శక్తి పాలసీతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 17 రకాల వ్యాపారాలను గుర్తించి ఆర్థికంగా సాయం చేస్తూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఆడబిడ్డలకు గౌరవం దక్కాలని... అందుకే వారి పేరుపైనే ఇళ్లను ఇచ్చామన్నారు. 2లో

# బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

- అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది
- బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం మిగతా 2లో





## ప్రభుత్వ పథకాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
- పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2లో

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై
# వెనకడుగు లేదు

- ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు.**

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయిం చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. 2లో



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
# పేదలకు చేరాలి

- ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్దపీట

అన్ని అర్హతలు ఉండి కూడా ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవరూ బాధపడొద్దని, రాబోయే రోజుల్లో మీ అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదేనన్నారు. ప్రతి రోజు ఉచితంగా సరాసరి 14 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఇప్పటివరకూ 200 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడం కాదని,. ఆ బస్సులకే మహిళలను యజమానులుగా మారుస్తున్నామన్నారు.ఇప్పటికే మహిళా సంఘాల ద్వారా 150 బస్సులను కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇప్పించామని,దశలవారీగా ఈ సంఖ్యను వేయికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొదటి దశలో వేయి మెగా వాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించబోతున్నామని, ఇందుకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే మొదలు అయ్యిందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో పెట్రోల్ బంకులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని,ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాలకు సంబంధించిన కనీసం ఒక్క పెట్రోల్ బంక్ అయినా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొలి పెట్రోల్ బంకును నారాయణపేట్ లో లాంఛనంగా ప్రారంభించుకున్నామని, 22 జిల్లా మహిళా సమాఖ్యలకు జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో దానికి రూ.5 కోట్లు.. మొత్తం రూ.110 కోట్లు ఇప్పటికే కేటాయించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా తెలంగాణ ఆడబిడ్డలకు అప్పగించామని, స్కూల్ యూనిఫాం కుట్టే పనిని కూడా ప్రభుత్వం మహిళా సంఘాలకే అప్పగించిందని, ఫలితంగా ఏటా వారికి రూ.80 కోట్ల ఆదాయం సమకూరుతుందని, శ్రీధర్ బాబు అన్నారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 2028 నాటికి కోటికి చేర్చాలని టార్గెట్ గా పెట్టుకున్నామని,ఆ లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకుంటామన్నారు. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కొత్త రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డుల్లో అదనపు సభ్యుల పేర్లను చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. మీ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలంగాణ ఆడ బిడ్డలను మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు. ఇది మీ ప్రభుత్వం... మీ కోసం పనిచేసే ప్రభుత్వం... మరిచిపోవద్దు. మీ ఆశీర్వాదం... మీ నమ్మకమే మాకు పెద్ద బలం మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో దేశ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి రాజీనామా చేయడంతో ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. పది రోజుల క్రితమే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధన్‌ఖర్ ప్రస్తుతం పూర్తికాలం ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. జులై 10న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. 'నేను ఆగస్టు 2027లో సరైన సమయంలో దైవ నిర్ణయానికి లోబడి పదవీ విరమణ చేస్తాను' అని స్పష్టం చేశారు. ఆయన 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే, పది రోజుల క్రితం పూర్తి కాలం ఈ పదవిలో కొనసాగుతానని చెప్పిన ఆయన.. ఇప్పుడు అనూహ్యంగా రాజీనామా చేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

## బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

## ఐటి మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

### 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం

న్యూఢిల్లీ,జులై 22 : పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ-అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు-కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు-గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

## బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు విధింపు

### సుప్రీం ధర్మాసనం విచారణ...కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ,జులై 22 : శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియ జేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగం లోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొన్ని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని సుప్రీం కోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

## ఇడి విచారణకు సమయం కావాలి

వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

## జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

### ఆదివాసీ గూడాల్లో ఆనందం

### తమ పోరాటం ఫలించందని సంబరం

ఆదిలాబాద్,జూలై22 : ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు. జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జీవోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను - టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత బస్సు ప్రయాణంలో రికార్డు

### 200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ

హైదరాబాద్ : తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు- జారీ చేశారు. రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు-అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.


## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ భేటీ


మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,జులై 22(ఆర్ఎన్): రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ ఛైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో ఛైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. పక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.



# విడాకుల కేసులో ఆసక్తికర పరిణామం

### భర్త ఆదాయానికి మించి భరణం కోరడంపై సిజె అభ్యంతరం



న్యూఢిల్లీ,జులై 22 : సుప్రీంకోర్టులో ఓ విడాకుల కేసులో భరణం చెల్లించే విషయంలో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. విడాకుల నేపథ్యంలో భర్త నుంచి భరణాన్ని మహిళ కోరడంతో.. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భర్త నుంచి విడాకులు తీసుకునే క్రమంలో తనకు ముంబైలో ఇల్లు, రూ. 12 కోట్ల నగదుతోపాటు బీఎండబ్ల్యూ కారు భరణంగా ఇప్పించాలంటూ తన పిటిషన్‌లో ఆమె కోరింది. ఈ పిటిషన్ సీజేఐ బీఆర్ గవాయి ముందుకు వచ్చింది. దీనిని ఆయన పరిశీలించి.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమెతో సీజేఐ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. మీరు బాగా చదువుకున్నారు. ఎంబీఏ కూడా చేశారు. ఐటీ- ఉద్యోగం సైతం చేస్తున్నారని.. మీరు బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో మీకు మంచి డిమాండ్ ఉందన్నారు. మీరు అక్కడ ఎందుకు ఉద్యోగం చేయకూడదంటూ ఆమెను సూటిగా ప్రశ్నించారు. మీరు కోరుతున్న ఇల్లు కల్పతరువులో ఉందన్నారు. అది కూడా బిల్డర్ చేతిలో ఉందని గుర్తు చేశారు. అదీకాక మీ వివాహమై కేవలం 18 నెలలు మాత్రమే అయిందన్నారు. ఆ క్రమంలో మీరు నెలకు కోటి రూపాయిల నగదు అడుగుతున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలపై ఆ మహిళ స్పందిస్తూ.. విడాకులు కోరుతున్న తన భర్త బాగా ధనవంతుడని చెప్పింది. తనకు స్కిజోఫ్రెనియా ఉందని.. అందుకే విడాకులు ఇస్తున్నట్లు అతడు స్పష్టం చేశారన్నారు. అయితే తనకు స్కిజోఫ్రెనియా ఉన్నట్లు- కనిపిస్తుందా? అంటూ సీజేఐను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించింది. ఇంతలో భర్త తరఫు న్యాయవాది మాధవి దివాన్ జోక్యం చేసుకున్నారు. ఆమె ఉద్యోగం చేస్తుందన్నారు. ఇలా ప్రతి దానిని డిమాండ్ చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ క్రమంలో సీజేఐ బీఆర్ గవాయి స్పందిస్తూ.. విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసిన నీ భర్త ఆస్తి.. అతడి తండ్రిదని స్పష్టం చేశారు. ఇక ఆ యువతి అందుకు సమాధానమిస్తూ.. తన భర్త బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూనే మరోవైపు రెండు వ్యాపారాలు చేస్తున్నారని చెప్పారు. తనకు కుమారుడు ఉన్నాడని.. అతడిని తనకు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కానీ తనకు స్కిజోఫ్రెనియా ఉందన్నాడని తెలిపారు. అందుకే తన నుంచి విడాకులకు అతడు దరఖాస్తు చేశాడని వివరించారు. ఆ క్రమంలో తన కుమారుడిని తనకు ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఉద్యోగం సైతం చేశానని తెలిపారు. అయితే ఆ ఉద్యోగానికి తన భర్త బలవంతంగా రాజీనామా చేయించారని సీజేఐకి ఈ సందర్భంగా వివరించింది. మరోవైపు ఆమె భర్త పన్ను రిటర్న్‌లను కోర్టు పరిశీలించి.. అతడి ఆదాయం తక్కువగా ఉందని గుర్తించింది. ఆ క్రమంలో ఫ్లాట్ తీసుకుని మంచి ఉద్యోగాన్ని వెతుక్కోండంటూ ఆమెకు సూచించారు. అలా కాకుంటే.. రూ. 4 కోట్లు- భరణం తీసుకుని.. పుణె, హైదరాబాద్, బెంగళూరులో మంచి ఐటీ- ఉద్యోగాన్ని సంపాదించాలన్నారు. మీరు బాగా చదువుకుని కూడా.. బతుకు తెరువు కోసం ఇలా అడగడం భావ్యం కాదని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ కేసులో తీర్పును ఆయన రిజర్వు చేశారు.

## మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో మామిడి రైతులకు ఊరట

### కిలోకి రూ.4 అదనంగా ఇచ్చే విధంగా రూ.260 కోట్లు కేటాయింపు

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

న్యూఢిల్లీ,జులై 22 : తోతాపురి మామిడి రైతులకు ఉపశమనం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని కిలోకి రూ.4 అదనంగా ఇచ్చే విధంగా రూ.260 కోట్లు- కేటాయించి రైతులకు న్యాయం చేశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా 50 శాతం కేంద్రం, మిగిలిన 50శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తోతాపురి మామిడి ధర పడిపోవడంతో ఈమేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేయడంతో వారు స్పందించారు. దీంతో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌ను తోతాపురి మామిడికి కూడా వర్తించే విధంగా నిబంధనలు సడలించారు. ఈ స్కీమ్ ద్వారా రూ.130 కోట్లు- కేంద్రం మంజూరుకు ఇవాళ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భవిష్యత్‌లో తోతాపురి మామిడి ధర పడిపోయినప్పుడు మార్కెట్ ఇంర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు అవకాశముంటుంది. సీఎం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేశారని పెమ్మసాని తెలిపారు.

## మద్యం కుంభకోణంలో అసలు చేప పట్టుబడాలి

### అడ్డదిడ్డంగా దోచుకున్న ఘనులు వారు: ప్రత్తిపాటి



పల్నాడు,జులై 22 : అధికారంలో ఉండగా మాజీ సీఎం జగన్ చేసిన దోపిడీలో మద్యం స్కామ్ ఆవగింజంతేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అడ్డగోలుగా అనేక విధాలుగా దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. జగన్ ఆయన అనుచరుల దోపిడీకి సంబంధించి మరింత లోతుగా విచారణ జరగాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతో గత పాలకుల అవినీతి, దోపిడీ పుట్టలు బద్దలయ్యాయి. చంద్రబాబు పారదర్శక పాలన, నిష్పక్షపాత విధానాలు, సిట్ విచారణతో మద్యం మాఫియా గుట్టురట్టయిందన్నారు. సాక్ష్యాలు రూపుమాపినా, ఆధారాలు ధ్వంసం చేసినా ఎలా దొరికిపోయామా? అని గంగవెర్రులెత్తిపోతున్నారు. అక్కసు, ఆవేశంతో ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.. మద్యం కుంభకోణంపై ఆయన స్పందిస్తూ ఇప్పటి వరకు పట్టుబడింది చిన్న ఎరలే అని చెప్పారు. అసలు సొర చిక్కితేనే మద్యం మాఫియా ఆటకట్టించినట్లు అవుతుందని.. కుటుంబాలతో రోడ్డున పడిన ఆడబిడ్డల జీవితాలకు న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకొని రూ.వేల కోట్లు- దోచేసిన ధన పిపాసులు జగన్ అండ్ కో అన్నారు. నిజంగా తప్పు చేయకుంటే చట్టానికి సహకరించి.. న్యాయస్థానాల్లో తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అయితే అంతటి నిజాయితీ వారికి లేదని, వారు సచ్ఛీలురు కాలేరని కూడా అన్నారు.

## మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

### వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం

### రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు

### మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అమరావతి,జులై 22 : మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహరిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

### మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి

### బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్



హైదరాబాద్,జులై 22 : ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరఫున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

### ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు

### అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ,జులై 22 : ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

## స్కూల్స్ ఫర్ రైజింగ్‌లో ఎన్టీఆర్ జిల్లాకు అన్యాయం

న్యూఢిల్లీ,జులై 22 : కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎన్టీఆర్ జిల్లాకి పాఠశాలల కేటాయింపు చాలా తక్కువగా ఉన్న అంశాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో మంగళవారం ప్రస్తావించారు. రూల్ నెంబర్ 377 కింద ఎన్టీఆర్ జిల్లాకు పీఎం-శ్రీ పాఠశాలల కేటాయింపుపై పున: సమీక్షించి, మరిన్ని పాఠశాలల మంజూరు చేయాలనే అంశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ లేవనెత్తారు. పాఠశాలల ఎంపికలో ఎన్టీఆర్ జిల్లాకు తక్కువ ప్రాతినిథ్యం దక్కిందని ఎంపీ కేశినేని శివనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశల్లో జిల్లాలో మొత్తం 827 పాఠశాలలను బెంచ్‌మార్క్ చేసినప్పటికీ, వాటిలో 550 పాఠశాలలు అర్హత ప్రమాణాలను చేరుకున్నప్పటికీ, కేవలం 27 పాఠశాలలకే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ ఎంపిక శాతం కేవలం 4.9 శాతంగా ఉండటం ఏపీలోనే అత్యల్పమని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వం మొత్తం 62 పాఠశాలలను కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినప్పటికీ, వాటిలో 56శాతం పైగా పాఠశాలలు తుది ఎంపికలోకి రాకపోవడం బాధకరమని అన్నారు. జిల్లాలో జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలు నడుస్తున్నాయనీ, విద్యా మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని గుర్తుచేస్తూ, ఎంపిక పక్రియను పున:సమీక్షించాలని, మరిన్ని పాఠశాలలను ఎన్టీఆర్ జిల్లాకు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సిఎం చంద్రబాబు

### గత ప్రభుత్వ ఆర్థిక అరాచకంతో రాష్ట్రం అస్తవ్యస్తం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ

మచిలీపట్నం,జులై 22 : ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్ళిపోయిందని విమర్శించారు. సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పెడన మున్సిపాలిటీలో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.2కోట్లు-, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ- హాల్ పెండింగ్ పనుల పూర్తికి రూ.25లక్షలు విడుదల చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. పెడనలో సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. తల్లికి వందనం పథకం కింద రూ.10 వేల కోట్లు- ఖర్చుపెట్టామని చెప్పారు. కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల చేసే రోజే అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేలా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. పెడనలో వచ్చే రెండేళ్లలో అందరికీ తాగునీరు అందించేలా రూ.91.18 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు.

## వైసిపి అధికారంలోకి వస్తే అంతే సంగతులు

### బాబు సహా అంతా అమెరికా పారిపోక తప్పదు

### మాజీమంత్రి రోజా హెచ్చరికల వీడియో వైరల్

### మండిపడ్డ టిడిపి,జనసేన నేతలు

చిత్తూరు,జులై 22 : రాష్ట్రంలో గాల్లో గెలిచిన గాలిగాళ్లు ఎక్కువయ్యారు అంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నేతలు అమెరికా పారిపోవాలని హెచ్చరించారు. ఇప్పుడే చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ హైదరాబాద్ పారిపోతున్నారని.. రేపు యూఎస్ పోతారని విమర్శించారు. పవన్ కల్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిందని, ఎక్కడికి వెళితే అక్కడ పుట్టానంటాడని రోజా ఎద్దేవా చేశారు. నగరిలో నిర్వహించిన 'రీకాలింగ్ చంద్రబాబు' కార్యక్రమంలో రోజా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సబంధించిన వీడియో కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పవన్ కల్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరింది. పవన్ ఎక్కడ పుట్టాడు, ఏం చదువుకున్నాడో ఆయనకే తెలియదు. ఎక్కడికి వెలితే అక్కడ నేను పుట్టాను అంటాడు. ఆఖరికి సుబ్రహ్మణ్య స్వామి అభిమానిని అంటాడు' అని మాజీ మంత్రి రోజా విమర్శించారు. 'సీఎం చంద్రబాబు లెక్క ఎక్కవగా ఇస్తున్నారు. అందుకే పవన్ కళ్యాణ్ పిచ్చి బాగా ముదురి పాకం పడింది. చంద్రబాబు, పవన్, నారా లోకేష్ వీకెండ్ నాయకులు. ప్రజలకు రేషన్ ఇచ్చే వాహనాలకు డబ్బులు లేవు కానీ.. వీళ్లు మాత్రం హెలికాప్టర్, విమానాలలో తిరుగుతున్నారు' అని ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా మాట్లాడిన మాటలకు కౌంటర్‌గా రెండు వేలకు ఏ పనైనా చేసే ఆమె రూ.2000 కోట్ల సంపాదించి ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతోందంటూ నగిరి ఎమ్మెల్యే భాను తీవ్ర స్థాయిలో మాట్లాడారు. ప్రజాప్రతినిధుల పై వైసీపీ మాజీ మంత్రి రోజా మరోసారి రెచ్చిపోయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నామని టీ-డీపీ, జనసేన నేతలు ఇష్టం వచ్చినట్టు- వైసీపీ శ్రేణులపై కేసులు పెట్టి దాడులు చేస్తే తాము వంద రెట్లు- వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించ్చారు. మా అధినేత జగన్ మరోసారి అధికారంలోకి వస్తే.. టీ-డీపీ నేతలు హైదరాబాద్ కాదు.. అమెరికాకు పారిపోతారని.. అవమానిస్తూ మాట్లాడారు. అయితే, ఆమె నోటి దురుసుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. టీడీపీ, జనసేన శ్రేణులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలపై ఏ మాత్రం గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. రోజా తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధి శూన్యమని, సభ్యసమాజం తలదించుకునేలా నోరు పారేసుకోవడమే ఆమె పని టీడీపీ నేతలు అంటున్నారు. కాగా, వైసీపీ హయాంలో మాజీ మంత్రి రోజా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమె త్వరలో అరెస్ట్ అవ్వడం ఖాయమని టీడీపీ కీలక నేతలు అంటున్నారు.

# సంపాదకీయం

## శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్చ మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

# ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ



### అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చుని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖడ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్మకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

## ఐఎంఎఫ్‌ను నుంచి వైదొలగనున్న గీతా గోపీనాథ్

అంతర్జాతీయ ద్రవ్య నిధిలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గీతా గోపీనాథ్ త్వరలో ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. ఆగస్టులో ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి గీతా గోపినాథ్ దిగిపోనున్నట్లు ఐఎంఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఆమె స్థానంలో ఆ పదవి చేపట్టే వ్యక్తి ఎవరన్నది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా గీతా గోపీనాథ్ నిష్క్రమణను ధ్రువీకరించారు. ఇక ఈ పదవి నుంచి వైదొలిగిన అనంతరం ఆమె తిరిగి హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేరనున్నారు. అమెరికా, భారత్‌లో పౌరసత్వం ఉన్న గీతా గోపినాథ్.. 2019 అక్టోబర్‌లో ఐఎంఎఫ్ చీఫ్ ఎకానమిస్ట్‌గా నియమితులయ్యారు. ఐఎంఎఫ్ చరిత్రలో ఆ బాధ్యతలు చేపట్టిన తొలిమహిళగా నిలిచారు. 2022 జనవరిలో ఆమెకు ఫస్ట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే.

## ఆస్ట్రేలియాలో ఘనంగా బోనాల జాతర

హైదరాబాద్ : ఆస్ట్రేలియాలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. గత పన్నెండు సంవత్సరాలుగా మెల్‌బోర్న్ నగరంలో రాక్బ్యాంక్ దుర్గ మాత టెంపుల్‌లో మెల్‌బోర్న్ బోనాలు సంస్థ ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా జరిపారు. తెలంగాణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి బోనాలు, తొట్టెల సమర్పించుకుని తమ మొక్కును చెల్లించుకున్నారు. పోతురాజుల ఆట, పాటలు, యువకుల నృత్యాలతో దుర్గా మాత ఆలయంలో ఎంతో సందడి చేసారు. బోనాల పాటలకు చేసిన నృత్యాలకు భారత దేశానికి చెందిన వివిధ రాష్ట్రాల ప్రజలు కూడా నాట్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణలో ఎంతో ఘనంగా నిర్వహించబడుతున్న ఈ వేడుకలను అదే స్థాయిలో గత 12 సంవత్సరాలు గ నిర్వహిస్తున్న మెల్బోర్న్ బోనాలు సంస్థ నిర్వాహకులు తెలంగాణ మధు, రాజు వేముల, దీపక్ గద్దె, ప్రజీత్ రెడ్డి కోతిలను ఈ వేడుకలకు హాజరైన వివిధ సంఘాల నాయకులు అభినందించారు.




## రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్

విజయవాడ,జూలై22 : తన సలలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా. మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాముఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి – సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణగారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాలగోపాలాన్ని మైమర పించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు. ఆయనకునివాళిగా తెలుగువారు గుర్తుంచుకునేందుకే ఈ ప్రయత్నం.


## దశలవారీగా మిగ్-21 యుద్ధ విమానాల తొలగింపు




న్యూఢిల్లీ : మిగ్-21 యుద్ధ విమానాలను.. భారతీయ వైమానిక దళం నుంచి తీసివేయనున్నారు. దశల వారీగా తొలగింపు ప్రక్రియ కొనసాగనున్నది. సెప్టెంబర్ నుంచి ఆ ప్రక్రియ కొనసాగనున్నట్లు తెలుస్తోంది. రష్యా తయారీకి చెందిన మిగ్21 యుద్ధ విమానాల స్క్వాడ్రన్‌లు రిటైర్ కానున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా మిగ్21 భారతీయ వైమానిక దళంలో కీలక పాత్ర పోషించింది. పలు యుద్ధాల్లో ఆ యుద్ధ విమానాలు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. తాజాగా భారతీయ వైమానిక దళం.. తేజస్ ఎంకే1ఏ యుద్ధ విమానాలను డెవలప్ చేసింది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలతో టేకోవర్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. భారత వైమానిక దళం వద్ద ప్రస్తుతం 36 మిగ్21 విమానాలు ఉన్నాయి. 1963లో తొలిసారి ఇండియా మిగ్ విమానాలను వాడడం మొదలుపెట్టింది. 2023 మిగ్21 విమానాన్ని చివరిసారి రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి ఎగిరింది. 2025 చివరి నాటికి మిగ్21 విమానాలను తొలగించి, వాటి స్థానంలో లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ మార్క్ 1ఏ విమానాలను వినియోగించనున్నట్లు ఎయిర్ ఫోర్స్ చీఫ్ , ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరీ తెలిపారు.

## అంతటా ఉంది ఆత్మే

'ఆత్మ (భూమా) కింద పైన వెనుక ముందు పక్కల అంతటా నిండి ఉంది. ఈ కనిపించే జగత్తు అంతా ఆత్మే! అదే నేను. నేనే కిందా, పైనా అంతటా ఉన్నాను. అంతా నేనుగా ఉన్నాను' అని పై ఉపనిషత్ వాక్యానికి భావం. ఎంతటి ఉదాత్తమైన భావాన్ని తెలియజేసిందో కదా ఈ శ్లోకం. దీన్ని బలపరిచే కథే ఇది.. మహారాష్ట్రలో పండరీపురం అనే పుణ్యక్షేత్రం ఉన్నది. అక్కడ దైవం పాండురంగ విఠలుడు. ఏడు వందల ఏండ్ల క్రితం అక్కడ ఒక భక్తుడు ఉండేవాడు. చిన్నప్పటినుంచీ అతనికి రంగడంటే ప్రాణం. ఎప్పుడూ స్వామి ధ్యాసలోనే ఉండేవాడు. ఒకరోజు సాయంకాలం అతను ఓ చెట్టుకింద కూర్చొని భోజనం చేస్తున్నాడు. ఎక్కడినుంచో ఒక కుక్క అక్కడికి వచ్చింది. పళ్లెంలోని రొట్టెలను లొట్టలు వేసుకుంటూ చూసింది. భక్తుణ్నీ పరిశీలించింది. ఆ వచ్చిన కుక్కను అతను గమనించలేదు. అది గబుక్కున రొట్టెను నోట కరచుకొని పరుగెత్తింది. పరధ్యానం నుంచి తేరుకున్న ఆ భక్తుడు ఆ కుక్క వెంటపడ్డాడు. 'భగవాన్ కేవలం రొట్టెలు తినకు. కడుపు నొప్పి లేస్తుంది. ఇదిగో ఈ నెయ్యి వేసుకో!' అంటూ కుక్కను పట్టుకున్నాడు. రొట్టె మీద నేతి వేసి కుక్కకు ఇచ్చాడు. అది ఆవురావురుమంటూ తిన్నది. భక్తుడు తృప్తిగా నవ్వాడు. అతనెవరో కాదు పాండురంగనిపై ఎన్నో కీర్తనలు రచించి, పాడి ధన్యుడు అనిపించుకున్న భక్తాగ్రేసరుడు నామదేవ్! ఆత్మ అనంతమైనది. ఆ భూమా తత్వాన్ని అనుభూతిలోకి తెచ్చుకున్న మహాత్ముడు కాబట్టి అతను జంతువుల్లోనూ దైవాన్ని దర్శించాడు. ఈ తత్వంలోని వాళ్లు సర్వజీవులందు ఆత్మ దర్శనం చేస్తారు. అక్కడ కుక్క, పిల్లి అనేవి సామాన్యులకు కనిపిస్తాయి. కానీ, భూమా తత్వంలో స్థిరపడిన వాళ్లు అంతటా తమను తామే దర్శనం చేసుకుంటారు. తాము ఏ విధంగానైతే అనుభూతి చెందుతారో, అవి కూడా అలాగే అనుభూతి చెందుతాయని భావిస్తారు.



ఆధ్యాత్మికం

# నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ





**కరీంనగర్ ప్రతినిధి జూలై 22 :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని విద్యార్థులకు పరిచయం చేయడానికి నారాయణ స్కూల్, కరీంనగర్ బ్రాంచ్‌లో బోనాల పండుగను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాంస్కృతికంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంప్రదాయ వేషధారణ, పాటలు, నృత్యాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. చదువుతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నారాయణ స్కూల్ ముందంజలో ఉంటోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం చైతన్యరావు, జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం వెంకటరమణా రెడ్డి, పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో సాంస్కృతిక విలువలు, సమాజానికి అనురూపమైన ప్రవర్తన అలవరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడ తాయన్నారు.

# హుజరాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిసిపి భీంరావు






**హుజురాబాద్** హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ డిసిపి భీంరావు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో గల వాహనాలు ప్రాపర్టీ, ఇతర రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడమైనది. తర్వాత పోలీస్ సిబ్బందికి పోలీసు స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులను మంచిగ రిసీవ్ చేసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూడాలని, అనుమానితులు రౌడీలపై నిగా పెట్టాలని సూచించనైనది. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ సిఐ కరుణాకర్, హుజరాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, సబ్ ఇన్స్పెక్టర్ యూనస్ అహ్మద్ అలీ, డి రాధా కిషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీ.3 ఏరియా ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్




**యైటింక్లయిన్ కాలనీ. :** స్థానిక సింగరేణి సిఈఆర్ క్లబ్ లో మంగళవారం రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం ఏరియా.3, ఏపీఏ ఏరియాలకు చెందిన ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించింది. ఇప్పటివరకు క్వార్టర్ లేని వారికి, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోరుకునే రామగుండం.3వ ఏరియా, ఏపీఏ ఏరియా ఉద్యోగుల కొరకు యాజమాన్యం కౌన్సిలింగ్ ఏర్పాటు చేసింది. ఈ కౌన్సిలింగ్‌లో ఖాళీగా ఉన్న 972 క్వార్టర్లకు గాను 113 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 54 మంది ఉద్యోగులు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. ఇక అందులో 33 మంది ఉద్యోగులు మాత్రమే క్వార్టర్లను తీసుకున్నారు. ఇక ఈ ఈ కౌన్సిలింగ్ నిర్వహణలో ఏరియా అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, గుర్తింపు సంఘం ఏరియా కార్యదర్శి జి. రవీందర్, డీజీఎం పర్సనల్ అరవింద్ రావ్, అధికారులు ప్రతాపగిరి రాజు, సధన్, అజీజ్, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, క్వార్టర్ సెక్షన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

◆ ఉచితంగా పలు శస్త్ర చికిత్సలు ◆ మెరుగైన వైద్య సేవలు త్వరలో ఎం ఆర్ ఐ సేవలు
◆ 50 పడకల నుండి 100 పడకల సదుపాయంతో జిల్లా ఆసుపత్రి ఆధునీకరణ
◆ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స అనంతరం ఉచిత కళ్లద్దాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు







**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రైవేటుకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి మొదటిసారిగా ప్రభుత్వం తరుపున ఉచితంగా కళ్ళద్దాలను ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు మంగళవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తునందుకు గాను సూపరిండెంట్ ను, వైద్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా పనిచేస్తుందని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు సహాయసహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు తగ్గకుండా ప్రభుత్వ ఆసుపత్రి అన్ని విధాలుగా సేవలను అందిస్తూ పేదవారికి వైద్య ఖర్చులు లేకుండా చేస్తున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు మరియు నియోజవర్గ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శస్త్ర చికిత్స గాని, దయాలసిస్, చర్మ వైద్యం, ముక్కు, నోరు, గొంతు మరియు చిన్న పిల్లల వైద్యం అలాగే నవజాతి శిశువుల కోసం మెరుగైన వైద్య సేవలు, మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం మరియు గర్భిణీ స్త్రీలకు అధిక ఖర్చుతో కూడిన తిఫ్ఫా స్కానింగ్ ను సైతం ఉచితంగా చేయడం లాంటి మరెన్నో వైద్య సేవలు ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, ఆర్.ఏం.ఓ, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ ప్రగతి, ఉద్యోగుల మనుగడ దిశగా బిఎంఎస్

◆ బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వై. సత్తయ్య



**యైటింక్లయిన్ కాలనీ. :** భారత దేశంలో అత్యధిక సభ్యత్వ నమోదు కలిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 70వ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 23న ఘనంగా నిర్వహిస్తున్నట్లు, సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ ఆవిర్భావ దిన వేడుకలు దేశ కార్మిక రంగానికి పర్వదినమని ఆయన అభివర్ణించారు. మంగళవారం ఉదయం సంఘం స్తానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధి, పరిశ్రమల ప్రగతి, కార్మికరంగం మనుగడ లక్ష్యంగా బిఎంఎస్ ముందుకు సాగుతున్న ఏకైక సంఘమని ఆయన వ్యాఖ్యానించారు. 44 చట్టాలను కాలరాసి, 4 కోడ్ లను తీసుకువచ్చిన కేంద్రప్రభుత్వంపై కేంద్రం లోని, రాష్ట్రం లోని రాజకీయ సంఘాలకు వంత పాడే కొన్ని కార్మికసంఘాలు, గొంతు చించుకోవడంలో అర్థం లేదని ఆరోపించారు. ఆ కోడ్ లలో మొదటిది ఉద్యోగం చేస్తూ ఉద్యోగి అయి ఉన్నవారే కార్మిక సంఘానికి సమర్థవంతమైన నాయకత్వం వహించగలరని, అప్పుడే పరిశ్రమకు పరిరక్షణ, కార్మికులకు మనుగడ ఉంటుందన్నారు. రెండవది బొగ్గు బ్లాక్ లను అంబానీ, ఆదానీ లకు అప్పగిస్తున్నారనే కొన్ని కార్మిక సంఘాలు చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదని పారదర్శకంగా కేటాయింపులు జరగాలనే భారత ప్రభుత్వం వేలం పాట ద్వారా బొగ్గు బ్లాకులను కేటాయిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే మరో రెండు కోడ్ లు కూడా కార్మికరంగం అభ్యున్నతి, దేశ ప్రగతికి అనుగుణంగా ఉన్నాయన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు, పాలకవర్గాల బిఎంఎస్ సంఘం అనుకూలం కాదని, కేవలం కార్మికవర్గం మనుగడే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఇక సంఘం ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి మాట్లాడుతూ.. ఈ నెల 23న నిర్వహిస్తున్న బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, స్తానిక కార్యాలయంలో సంఘం ఉప ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సింగరేణి రామగుండం రెండవ ఏరియాలోని కాలని కార్మిక వాడలలో పారిశుద్ధ పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ కార్యదర్శి మాదాసు రవీందర్, ఏరియా ఉపాధ్యాక్షులు వడ్డేపల్లి కుమారస్వామి, ఏరియా కార్యదర్శి గట్టు శ్రీనివాస్, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ

◆ నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి ◆ డ్రైనేజీలు, నీటి కాలువల మీద చెత్త వేయకుండా అవగాహన ◆ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్ల పై చెత్త రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, ప్లాస్టిక్ వాడకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, నీరు నిల్వ ఉంటే వచ్చే దోమలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అధికంగా నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. డ్రైనేజీ లలో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, ప్రజలు డ్రైనేజీలలో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. నీటి కాలువల కట్టమీద పేరుకుపోయే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, అక్కడ చెత్త వేయరాదు అనే బోర్డు లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థల అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. సీజనల్ వ్యాధులకు సరైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లను అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులతో బాధపడే వారికి అవసరమైన చికిత్స సకాలంలో అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు లేకుంటెనే మంచిగుండు

◆ తమ్ముల్లల్లో భయం ◆ సన్నగిల్లుతున్న ధీమా ◆ అయినా మేకపోతు గాంభీర్యం ◆ సహకరించని పథకాలు ◆ జనంలోకి పోవడం ఎలా? ◆ కొత్త కొత్త మార్గాల అన్వేషణ ◆ స్థానిక ఎన్నికలపై అందిస్తున్న స్పెషల్ స్టోరీ....

**(హైదరాబాద్) బ్యూరో:** గత 10సంవత్సరాలుగా రాజకీయ నిరుద్యోగం అనుభవించిన కాంగ్రెస్ తమ్ముళ్లు రాబోయే స్థానిక ఎన్నికలను అదృష్టంగా భావించాలో లేక దురదృష్టం అనుకోవాలో ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఇది వరమా? లేక శాపమా? అనే డోలాయమానంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఎన్నికలు జరిగి ఉంటే వీళ్ళ రొట్టె నేతిలో పడేదే. అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పార్టీ జెండా మోసిన కార్యకర్తలను ముందుగా ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది అంటూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట కార్యరూపం దాల్చకపోవడంతో ఇప్పుడు కిందిస్థాయికార్యకర్తలు, నాయకులు నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికలు జరపకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం మీద ప్రజల్లో ఏర్పడ్డ వ్యతిరేకత ఇప్పుడు వీళ్లకు శాపంగా మారింది. తమ నాయకులు ఎమ్మెల్యేలు గా గెలిచినా.. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డా కూడా వీళ్ళ భవిష్యత్తు మాత్రం ప్రశ్నార్థకంగానే మిగిలింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలు హామీలు అమలవుతున్న తీరుపట్ల ప్రజలు ఎంత మేర సానుకూలంగా తమకు సహకరిస్తారో లేదో అన్న భయం ఇప్పుడు వీళ్లను పట్టిపీడిస్తున్నది. నేను కుర్చీలో కూసుండి అటు ఇటు సదురుకునే వరకు సంవత్సరం టైం పట్టింది. అప్పుడే ప్రతిపక్షపోల్లు ఏమైంది ఏమైంది అంటూ నన్ను సతాయిస్తున్నరు అని స్వయంగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటే ఇప్పుడు వీళ్లకు పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టు అయింది. ఎందుకంటే ఇప్పటికే రెండు సంవత్సరాల



కాలం గడిచిపోయింది. వీళ్లు తిరిగి కుర్చీలో కూర్చుని సదురుకునే వరకు ఏడాది పూర్తవుతుంది. ఇంక మిగిలింది రెండు సంవత్సరాలు. చివరి ఆరు నెలల్లో ఎన్నికల కోడ్. ఈ లెక్కన ఇప్పుడు గెలవబోయే సర్పంచులకు ఎంపీటీసీలకు జడ్పిటిసి లకు మిగిలింది కేవలం ఏడాదిన్నర కాలం మాత్రమే. ఆ తర్వాత మళ్లీ ఎన్నికలు. అప్పుడు రాముడు ఎవరో? రాకాసుడు ఎవరో? నిర్ణయించేది ప్రజలు. కాలం అనుకూలిస్తదో లేక బెడిసి కొడుతదో ఎవరికి ఎరుక? సరే ఈ సంగతిని అలా ఉంచుదాం. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలవడంతో తెల్లారేసరికి ఊరుకు పది మంది ఎమ్మెల్యేలు తయారయ్యారు. ఆనాటి నుంచి నేటి వరకు అధికార బలంతో గ్రామాలలో ఈ పదిమంది తమ హవాను నడిపించుకుంటూ వస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల దగ్గర ఎమ్మెల్యేకు నేనంటే నేను దగ్గర అంటూ గొప్పలు చెప్పి తమ అవసరాలను గట్టెక్కించుకుంటున్నారు కాబోయే సర్పంచిని నేనే అంటూ డబ్బాలు కొట్టుకోవడంతో...ఏ పుట్టలో ఏ పాము ఉందో ఎవరికి ఎరుక? అంటూ అధికారులు కూడా వీళ్ళ వెకిలి చేష్టలను భరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో నిలబడకపోతే ప్రజల, అధికారుల, నాయకుల దృష్టిలో చులకన అయిపోతారు. ఒకవేళ బరిలో నిలబడితే గెలిచేది మాత్రం ఒక్కరే. మరి ఓడిన మిగతావాళ్లు ఏ ముఖంతో తిరిగి అధికారుల వద్ద పెత్తనం చెలాయించగలరు? ఈ లెక్కన ఎన్నికల్లో నిలబడ్డా... నిలబడకపోయినా తమ విలువ మాత్రం పోవడం ఖాయం అంటూ లోలోపల ఆవేదనతో చెప్పుకోవడానికి మొహమాటపడుతూ మదన పడుతున్నారు. గెలిచిన ఆ ఒక్క వ్యక్తి మాత్రం తలెత్తుకొని తిరగగలడు. కానీ నాలుగు రాళ్లు సంపాదించుకోవడానికి సమయం తక్కువ ఉండడంతో తమ్ముళ్లు అందరూ తలలు పట్టుకుంటున్నారు. గెలుపు పై రోజు రోజుకు నమ్మకం సన్నగిల్లుతున్నా కూడా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. జనాలను మెప్పించడం కోసం కొత్త కొత్త మార్గాలను వెతుక్కుంటున్నారు. ది క్రైమ్ న్యూస్ కొందరు సర్పంచ్ అభ్యర్థులతో మాట్లాడితే.... ఎన్నికలు జరపకుంటేనే బాగుండునని, ఎన్నికల్లో పాల్గొని ఉన్నది ఊడగొట్టుకొని ఏడ్చే కంటే... చెట్టు పేరు చెప్పుకొని గ్రామాల్లో చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ, నలుగురిలో పెద్ద మనుషుల్లాగా చలామణి అవుతూ పంచాయతీలు చేసుకుంటూ దర్జాగా తిరగడమే బాగుంది అంటూ కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు.

## బడుగు బలహీన మైనార్టీల వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

◆ మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా ◆ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి :** మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని, తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం పెద్దపల్లి కి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ నివాసంలో మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రం తన పుట్టిన స్వస్థలం అని ఇక్కడికి వస్తే కుటుంబ సభ్యుల మధ్య వచ్చినట్టు ఉందని, ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ తనను సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మైనార్టీల జనాభా అధికంగా ఉందని, త్వరలోనే తప్పకుండా పెద్దపెల్లి లో మహిళా డిగ్రీ కళాశాల, మైనార్టీ షాది ఖానా, మైనార్టీ గ్రంథాలయం ఎమ్మెల్యే విశారమణారావుతో కలిసి ముఖ్యమంత్రితో చర్చించి మంజూరు అయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ యువతకు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తాను గెలిచినప్పటి నుండి మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, గెలిచిన వెంటనే రాఘవపూర్ శివారులో ముస్లిమ్ స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం మంజూరు చేయించానని, త్వరలోనే ఆ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేద మైనార్టీ సోదరులకు కేటాయించి ఇందిరమ్మ ఇంట్లో నిర్మించి చేస్తామని తెలిపారు. అనంతరం కంప్యూటర్ శిక్షణ




కేంద్రం లో ఉత్తీర్ణులైన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం మీర్జా అహ్మద్ బేగ్, మోహిద్ బేగ్ లు మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పట్ల సానుకూలంగా ఉందని, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బే గ్ కుటుంబ సభ్యులు, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్, సయ్యద్ మస్రత్, హది, అక్బర్ అలీ, తబ్రెజ్, అస్లాం, శ్రీమాన్, గోపగాని సారయ్య గౌడ్, ట్రాన్స్కో ఎస్ ఈ బొంకూరి సుదర్శన్, బొంకూరి రవీందర్, ముస్తాక్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో మాజీ ఎంపీ పుట్టినరోజు వేడుకలు



**మానకొండూర్, జూలై 22,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో మంగళవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ మండల శాఖ ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తాల్లపెల్లి శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కముటం సంపత్,పిండి సందీప్,గడ్డం సంపత్, రాచకట్ల వెంకటస్వామి,గొల్ల శ్రీనివాస్ ,రామిడి చుక్కారెడ్డి,బొమ్మరవేని మల్లయ్య,బుర్ర శ్రీనివాస్ ఖాజా,బోల్లం అనిల్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో బోయినపల్లి వినోద్ కుమార్ చెరగని ముద్ర



**బెజ్జెంకి, జూలై 22,:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం నాయకులు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా, బీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులుగా లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నో పదవులు చేపట్టిన వినోద్ కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్న వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని నాయకులు కాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, బండి రమేష్, దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, అన్నాడి సత్యనారాయణ రెడ్డి, జెల్ల అయిలయ్యయాదవ్, ముక్కిస తిరుపతి రెడ్డి, యువజన నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ఉపవైద్యాధికారి..



**ఇల్లందకుంట జూలై 22 :** ఇల్లందకుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి మంగళవారం జరిగి ఆరోగ్య మహిళా కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి హుజురాబాద్ డాక్టర్ చందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళ గురించి ప్రత్యేక సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. రిఫరల్ చికిత్సలు మరియు ఆరోగ్య మహిళా రిజిస్టర్లు తనిఖీ చేయడం జరిగింది. అధిక వర్షపాతం నమోదు అవుతున్న వేళ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాల్సిందిగా పరిసరాల పరిశుభ్రత చుట్టుపక్కల ఎక్కడ నీరు నిలువ లేకుండా ఉండాలని కోరారు. డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధులకు పూర్తిస్థాయిలో పరీక్షలు మరియు చికిత్సలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎస్సి వైద్యులు డాక్టర్ తులసీదాస్ డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, రోజా సిహెచ్ శ్యామల విజయశ్రీ బాలశౌరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడు మానేరులోని తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ



**ముత్తారం.జులై.22.:** ముత్తారం మండలంలోని ఓడేడు మానేరులో పోసిన తాత్కాలిక మట్టి రోడ్డు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డు తెగగా బిఆర్ఎస్ నాయకులు దానిని పునరుద్ధరించారు. మానేరులోకి నీరు చేరి మట్టి రోడ్డు మధ్యలో తెగిపోగా రెండు జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.కాగా ఇట్టి సమస్యను గుర్తించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, స్థానికులు గుత్తేదారు సహాయంతో తక్షణ చర్యలు చేపట్టి దారిని చక్కదిద్దారు. పునరుద్ధరణ పూర్తి కావడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.పునరుద్ధరణకు కృషి చేసిన వారికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం

**- 10వేల విలువ గల సౌండ్ సిస్టమ్ అందజేత**





**తొర్రూరు, :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు నాన్న,పెద్దనాన్న ఫౌండేషన్ చైర్మన్, తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.10 వేల విలువగల సౌండ్ బాక్స్,దుబ్బ తండా (బంజార నగర్) డిఎన్ టిపిఎస్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,సిఆర్పి కల్పన స్కూల్ బ్యాగులను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బుచ్చయ్య, రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన,విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎం లు ఓరుగంటి చైతన్య, సరిత,ఉపాధ్యాయుడు ఇట్టే ప్రేమ్ చందర్ రెడ్డి, సునీత, ప్రవీణ్, శిరీష, సతీష్, అంగన్వాడీ టీచర్ ఫిరోజా, ఆయా సోమీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి దళిత బంధు అందేలా కృషి చేస్తాం..

- దళిత బంధు సాధన సమితి నాయకులు..
- నిధుల విడుదలకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు



**జమ్మికుంట జూలై 22 :** 2024 వ సంవత్సరం డిసెంబర్ 27న దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ,నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులను ఏకంచేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని పలుమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన ప్రణవ్ దళితబంధు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వగా,ఇచ్చిన మాట ప్రకారం జనవరి 27న తెలంగాణ ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ నుండి దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ జారీ చేసారనీ,నిధులు రావడానికి కృషి చేసిన ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు దళిత బంధు సాధన సమితి నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డర్ కాపీ వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ కోడ్ రాగా మార్చి 10న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వెంటనే మంజూరు చేయాలనీ సాధన సమితి సభ్యులం వినతిపత్రం అందించగా మే 25న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారనీ, ఇప్పటివరకు నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షలలోపు ఉన్న లబ్ధిదారులకు 300 మందికి నిధులు విడుదలయ్యాయని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు అందుతుందని ఎవరుఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వానికి సానుకూలంగా ఉండి ప్రతి ఒక్క లబ్ధిదారులకు దళితబంధు సాధన సమితి పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నాయకులు కోలుగూరి సురేష్,మహంకాళి రమేష్, కోలుగూరి నరేష్, కోడెపాక రక్షిత్, రామంచ రాకేష్, అకినపల్లి ఆకాష్ ,ఇనుగాల బిక్షపతి, గాజుల కుమార్ పాల్గొన్నారు.

## యూరియా కోసం క్యూ లైన్‌లో రైతుల చెప్పులు



**కమలాపూర్ :** హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని పీఏసీఎస్ వ్యవసాయ మార్కెట్లో అందిస్తున్న యూరియా కోసం మంగళవారం రైతులు లైన్లో ఉండలేక విసిగి వారి చెప్పులను క్యూ లైన్‌లో ఉంచారు. ఒక్కరికి గాను మూడు బస్తాల యూరియా ఇస్తుండటంతో తెల్లవారుజాము నుంచే చాలామంది రైతులు, మహిళలు వ్యవసాయ మార్కెట్కి చేరుకున్నారు. ఎక్కడా యూరియా దొరక్కపోవటం, నాట్లు వేసే సమయం ఆలస్యం అవుతుండడంతో కొంతమంది రైతులు సోమవారం సెలవు దినమైనప్పటికీ,మరుసటి రోజున ఇచ్చే యూరియా కోసం మార్కెట్ కి వెళ్లి క్యూ లైన్‌లో చెప్పులు పెట్టి వచ్చారు. క్యూ లైన్లో గంటల కొద్దీ నిల్చొనే ఓపిక లేక తమ చెప్పులను వరుసలో పెట్టి పక్కన సేద తీరారు. కమలాపూర్ పోలీసుల సహకారంతో యూరియా పంపిణీ చేపట్టారు.మధ్యాహ్నం 3 గంటల వరకు యూరియా లోడ్ అయిపోవడంతో రైతులు నిరాశగా వెనుదిరిగారు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని, ఇంటి పనులు, వ్యవసాయ పనులు వదులుకొని రోజంతా క్యూ లైన్ లోనే వేచి చూస్తున్నామని పలువురు రైతులు డిమాండ్ చేశారు.

# డిగ్రీ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..
- ముఖ్య అతిథులుగా ఆలయ ఫౌండేషన్ సభ్యులు




**(హైదరాబాద్) బ్యూరో:** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం ( డ్రగ్స్ ) మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల. రమేష్, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు, ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టాలని క్షణకాల ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడితే అవి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. కాలేజీ విద్యార్థులు పిక్నిక్లు పార్టీల పేరిట ఈ అలవాట్లను సరదాగా మొదలు పెడితే... మెల్ల మెల్లగా అవి మిమ్మల్ని తమ ఆధీనంలోకి తీసుకొని బానిసలుగా మార్చేస్తాయని తద్వారా మీ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల ఆశల్ని కూడా మీరు నెరవేర్చలేక కుటుంబాలను చిన్నాభిన్నం చేసిన వారు అవుతారని సూచించారు. మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివించే మీ తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, మైస రాజేష్, నెరువట్ల రాజలింగం, ఉప్పులేటి నరేష్, మరియు ఆలయ ఫౌండేషన్ సభ్యులు కొంకటి లక్ష్మణ్, రామంచ తిరుపతి, కళాశాల ప్రిన్సిపల్ మరియు లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు

- పది సంవత్సరాల పాలనలో రేషన్ కార్డుల ఊసే ఎత్తని బిఆర్ఎస్
- దేశంలో సన్నం బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ
- పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు







**పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయ రమణారావు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే గతంలో ఉన్న రేషన్ కార్డులలో 10 వేల 715 మంది సభ్యులను జత చేయడం జరిగిందని, దీనితో నియోజకవర్గంలో మొత్తం 35 వేల 485 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే 3 వేల 289 రేషన్ కార్డు దరఖాస్తులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత టిఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు కాని ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ప్రజలు ఘటక తినే కాలంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలోని 29 రాష్ట్రాలలో, సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరాలంటే మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. అలాగే పెద్దపల్లి కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు మరియు డిఎస్ఓ, నియోజకవర్గంలోని పలువురు తహశీల్దార్లు , పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో గన్ పార్క్‌కి తరలి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు



**జమ్మికుంట జూలై 22 :** హైదరాబాదులో నిర్వహించే ఛలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ ల ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక కమలాపూర్ మండలాల నుంచి ఉద్యమకారులు బయలుదేరడం జరిగింది ముందుగా జమ్మికుంట లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సమయాన్ని వృథా చేసుకుని తమ ఆర్థిక విధానాన్ని చిన్నాభిన్నం చేసుకుని ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి స్వరాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులని విస్మరించడం వారికి తగిన గుర్తింపును ఇవ్వకపోవడం చేసినందున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులని గుర్తించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలను త్వరతగినగా నెరవేర్చాలని ఝూర?ండ్ రాష్ట్రం తరహాలో రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినటువంటి ఉద్యమకారులందరినీ గుర్తించే ఏదైతే 250 గజాల ఇండ్ల స్థలాన్ని మంజూరు చేసి అదే విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి శాంతియుతంగానే తెలియజేయడానికి ఈ యొక్క చర్యగా చలో గన్ పార్క్ కార్యక్రమం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గం కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు పెద్ది కుమార్, నర్రా భూమిరెడ్డి, గురుకుంట్ల రాజీరూ, మారపల్లి అంజన్న, మహేంద్ర చారి, తాడెం దిలీప్, రేణికుంట్ల రవి, బిజిగిరి శ్రీకాంత్, పూరేళ్ల శ్రీనివాస్ ఆకినపల్లి వెంకటేష్, గురుకుంట్ల సాంబయ్య, గుడికందుల రాజయ్య, రామంచ రామకృష్ణ, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తక్కువ ధరలో ఇటుక సరఫరా

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా ధర నిర్ణయం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటుక బట్టీల యాజమానులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది. మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమానుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి ,రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల ప్రజల వైద్య సౌకర్యానికే ఆసుపత్రి నిర్మాణం



**ఇల్లంతకుంట, జూలై 22,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....మండల ప్రజలు వైద్యానికి ఇబ్బందులకు గురవుతున్న కారణంగా మండల కేంద్రంలోనే 50పడకల ఆస్పత్రి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేయగా నిర్మాణ పనులు వేగవంతం చేసి వచ్చే జూలైలో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువస్తామని సహకరించిన మంత్రి దామోదర రాజనర్సింహకు, ఆశాఖ ఉన్నతాధికారులకు నియోజవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. మండలంలో నూతనంగా నిర్మించిన జవహరిపేట – నర్సక్కపేట బ్రిడ్జిని ప్రారంభించినానంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసి, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, స్థానిక తహసీల్దార్ ఎం.ఏ ఫారుఖ్,ఎంపీడీవో వై.శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, కాంగ్రెస్ మండలాద్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్, ఆకుల సత్యం, మల్లేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి ఏ. ఐ. ఎఫ్. డి. ఎస్




**బెల్లంపల్లి జూలై 22 :** విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రేపు జరగబోయే అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు బెల్లంపల్లి పట్టణంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల23.వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ ను నిర్వహిస్తున్నామని, తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తీసుకవేలుతున్నమని, ముఖ్యంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎం ఈ ఓ, డీ ఈ ఓ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఉచిత ఆర్ టీ సీ బస్ పాస్ లు ఇవ్వాలని, ఎన్ ఈ పీ 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, గురుకులంలో నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని, వ్యాపారంగా మారుస్తూ లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో తీసుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని 23.న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని,బంద్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్,నరేష్, శ్రావణ్,శివ,ఆకాష్,సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

◆ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ◆ మంగళవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ◆ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి ◆ దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు ◆ ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు

**భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్దాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు, జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మేస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. **మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.** విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎం విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు. వంట గదులను శుభ్రంగా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల తల్లి దండ్రులలో పాజిటివ్ నెస్ వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచి భోజనం , మంచి విద్య , పరిశుభ్రత ఉంటుందని తల్లిదండ్రులు నమ్మే విధంగా వసతి గృహాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. నెలలో ఒక్క హాలిడే రోజు జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ఒక మంచి వాతావరణాన్ని గురుకుల పాఠశాల లలో కల్పించాలని సూచించారు. ఉచిత బస్సు పథకం ప్రయాణం ద్వారా 2 కోట్ల మంది ప్రయాణించారని అన్ని బస్ డిపోలల్లో వేడుకలు చేయాలని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆహార సమస్యలు పై ఎక్కడో



ఒక్కచోట సమస్య తలెత్తుతుందిని, డైట్ సప్లయర్ లతో జిల్లా కలెక్టర్లు సమావేశం నిర్వహించాలని తెలిపారు. పప్పులు కూరగాయలు, మాంసం లాంటి వాటిని తనిఖీలు పక్కాగా చేస్తూ నాణ్యత పాటించేలా చూడాలని అన్నారు. వంటశాలలో స్టీల్ పాత్రలను వాడేవిధంగా చూడాలని, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని ప్రభుత్వ లక్ష్యం మేర పని చేయాలని తెలిపారు. మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా కచ్చితంగా నెలలో ఒక్కసారి మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ జిల్లా కలెక్టర్లు గురుకుల పాఠశాలలలో నిరంతర తనికీలు చేపట్టాలన్నారు. ఆగస్టు. మొదటి వారంలో దివ్యాన్ గులకు ఉపకరణాలు పంపిణీ ముఖ్యమంత్రి చేయనున్నారని జిలాల్లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూలి మొక్కలు నాటు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. అర్బన్ పార్కు లను అభివృద్ధి చేయాలని తెలిపారు. వన మహోత్సవంలో పెద్ద మొక్కలు నాటాలని తెలిపారు. గత సంవత్సరం 95 శాతం లక్ష్యాన్ని సాధించామని ఈ సంవత్సరం నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని శాఖల అధికారులు లక్ష్యం మేర మొక్కలు నాటాలని, మొక్కల లెక్కలు పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలని తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు పాల్గొనే అధికారిక కార్యక్రమాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణానికి మెట్టు ... ఇంటికో చెట్టు అనే నినాదంతో విరివిగా మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. విద్యుత్తు తీగల క్రింద పెద్ద చెట్లు నాటోద్దని, పెద్దవి కాగానే కొట్టాల్సి వస్తుందని తక్కువ ఎత్తు పెరిగే మొక్కలు వేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అందుకు షెడ్యూల్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమావేశం నిర్వహించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25 నుండి అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని, విచారణలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు క్లియర్ చేయాలని ఆదేశించారు. మహిళల ఉచిత బస్సు పథకంపై బస్ డిపోలో వేడుకలు చేయాలని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. భూ మాత దరఖాస్తులు విచారణలో వేగం పెంచాలని ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించాలని సూచించారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## తొర్రూరు ఎస్సై జి .ఉపేందర్





**తొర్రూరు, :** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై జి ఉపేందర్ అన్నారు. షీ టీం, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి ఎస్సై ఉపేందర్, మహిళలు , బాలికల భద్రతపై షీ టీం ఎస్సై సునంద లు అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, అంటరానితనంపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.షీ టీమ్ ఎస్ఐ సునంద మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు షీ టీం నిత్యం పనిచేస్తుందన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచితుల నుండి ఫోన్లు వస్తే లిఫ్ట్ చేయవద్దని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. ఫోటోలను షేర్ చేయవద్దన్నారు. ఏదైనా ఇబ్బంది జరిగితే 8712656935 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సిహెచ్. సారయ్య, కానిస్టేబుల్ పరమేశ్వర్, మహిళా కానిస్టేబుల్ లు భార్గవి, హైమ, స్వాతి, షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సౌభాగ్య, భరోసా సిబ్బంది జ్యోత్స్న, రేణుక, కళాజాత సభ్యులు రాజు, తిరుపతి, పృధ్విరాజ్, స్థానికులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి మళ్ళీ భూమి పూజ విడ్డూరమే


## - మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు



**ఇల్లంతకుంట, జూలై 22,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రొసీడింగ్స్ ఇచ్చి భూమిపూజ చేసిన 50 పడకల ఆసుపత్రికి ఎమ్మెల్యే కవ్వంపల్లి మళ్ళీ భూమి పూజ చేయడం విడ్డూరంగా ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే జవారిపేట– నర్సక్కపేట మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తానని, బిఆర్ఎస్ డిఎంఎఫ్టి నిధులతో నిర్మించిన బ్రిడ్జినే నేడు ప్రారంభోత్సవం పేరుతో కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఎంఆర్ఓ సమక్షంలో సర్పంచ్, పాలకవర్గం నిర్వహించిన గ్రామ సభలో ప్రజాభిప్రాయంతో ఎంపిక చేసిన లబ్దిదారులను కాదని కాంగ్రెస్ నాయకులు వేరే వాళ్లకు ఇండ్లు అమ్ముకున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అర్హులకు ఇండ్లివ్వని పక్షంలో వారికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని సిద్ధం వేణు హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,కెవిఎన్ రెడ్డి,ఉడుతల వెంకన్న నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగకేసర పువ్వులతో ఆరోగ్యప్రయోజనాలు పుష్కలం..!

## ఇలా వాడితే అనేక సమస్యలకు దివ్యౌషధం..!!



సహజంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో నాగకేసర్ అద్భుతంగా పనిచేస్తుంది. నాగకేసర పువ్వుతో జలుబును తగ్గించుకోవచ్చు. అందుకు గాను.. ఈ పువ్వును తీసుకుని బాగా నలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుంటే జలుబు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి జీవనశైలిలో కడుపు సంబంధిత సమస్యలు సర్వసాధారణం. అజీర్ణం, అసిడిటీ, గుండెల్లో మంట, గ్యాస్, కడుపునొప్పి, వాపు వంటి సమస్యలను అధిగమించడానికి నాగకేసర్ వాడితే ఉపశమనం కలుగుతుంది. . దీని కోసం, మీరు ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నాగకేసర పువ్వులతో తయారు చేసిన పొడి, తేనె కలిపి తీసుకుంటే, అజీర్ణం, అసిడిటీ, గ్యాస్, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి వెక్కిళ్లు వచ్చాయంటే ఒక పట్టాన తగ్గవు. అటువంటి పరిస్థితిలో నాగకేసర పువ్వుల పొడితో వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆ పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకోవాలి. అదే పొడిని చెరుకు రసంతో కలిపి కూడా తీసుకోవచ్చు. దీంతో వెక్కిళ్లు తగ్గిపోతాయి. ప్రస్తుత కాలంలో చాలా మందికి 40ఏళ్లు కూడా దాటకుండానే కీళ్ల నొప్పుల సమస్య కూడా సర్వసాధారణమైపోతోంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే నాగకేసర్ చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. దీని కోసం, నాగకేసర గింజల నూనెను కీళ్లపై లేదా నొప్పి ఉన్న ప్రదేశాలపై నెమ్మదిగా మర్ధన చేయాలి.. ఇది నొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.దీంతో కీళ్ల నొప్పులు తగ్గుతాయి. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే జ్వరం కూడా తగ్గుతుంది. పావు టీస్పూన్ తేనెను అర టీస్పూన్ పొడితో కలిపి తీసుకోవాలి. దీన్ని రోజుకు 2 సార్లు తీసుకోవాల్సి ఉంటుంది. నాగకేసర పువ్వుల పొడిని తేనెతో కలిపి తీసుకుంటుంటే పైల్స్, ఆస్తమా వంటి సమస్యలు తగ్గుతాయి. ఆ మిశ్రమాన్ని రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవాలి. నాగకేసర నూనెను గాయాలు, పుండ్లపై రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ నాగకేసర పువ్వుల పొడిని కలిపి తాగితే తలనొప్పి తగ్గుతుంది. చాలా మంది మహిళలు బహిష్టు సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడుతుంటారు. బహిష్టు రక్తస్రావం సాధారణమైనప్పటికీ, అధిక రక్తస్రావం అనారోగ్యకరం. మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే, నాగకేసరిని ఈ విధంగా ఉపయోగించండి. ఇందుకోసం 250–500 మి.గ్రా.నగకేసర్ పొడిని పాలవిరుగుడుతో కలిపి మూడు రోజులపాటు తినాలి. ఇది కాకుండా మీ రోజువారీ ఆహారంలో మజ్జిగ తీసుకోండి. ఇలా చేయడం వల్ల మెనోరేజియా సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది

# స్పోర్ట్స్

# గాయాలతో కీలక ప్లేయర్లు దూరం!

**ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ లకు గాయాలు**
**ఫిట్ నెస్ సాధించని రిషబ్ పంత్**
**దారుణంగా విఫలమవుతున్న కరుణ్ నాయర్**
**భారత్ కనీసం డ్రా చేసుకోవడం కష్టమే!!**
**మాంచెస్టర్ లో నేటినుండి నాలుగో టెస్టు**



భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో 2 ఆతిథ్య ఇంగ్లాండ్ నెగ్గా, భారత్ ఒక మ్యాచ్ లో విజయం సాధించింది. ఇప్పుడు రెండు జట్లు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో తలపడనున్నాయి. అయితే రికార్డులు భారత్ కు అంత సానుకూలంగా లేవు. భారత జట్టు ఇప్పటివరకూ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా నెగ్గలేదు. ఇటీవల రెండో టెస్టులోనే అదే మాట వినిపించింది. కానీ యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. నాలుగో టెస్టు జరగనున్న మాంచెస్టర్ లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని టీమిండియా భావిస్తోంది. లేకపోతే నాలుగో టెస్ట్ ఓడితే భారత్ సిరీస్ చేజారిపోతుంది. ఓవైపు తర్వాత టెస్టులో విజయాల గురించి కంటే ఎవరు గాయపడ్డారు, ఎవరు అందుబాటులో ఉంటారు అనేది హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గాయంతో ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్ ఈ టెస్టుకు అందుబాటులో ఉండరు. రిషబ్ పంత్ విషయానికొస్తే ఫిట్ నెస్ లేదు. భారత్ లో అరుదైన ఆటగాడిగా ఉన్న ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఇలా ఆడితే జట్టు విజయాలు కాదు కదా, కనీసం డ్రా చేసుకోవడం కష్టమే.నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ ఆడటం కష్టమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడు ఫిట్ నెస్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఒకవేళ మాంచెస్టర్ టెస్టులో పంత్ బరిలోకి దిగితే కేవలం బ్యాటర్‌గా ఆడనున్నాడు. ధ్రువ్ జురెల్ కీపింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ఆ తర్వాత నెం.3లో కొత్త కుర్రాడు సాయి సుదర్శన్‌కు అవకాశం దొరుకుతుంది. అయితే, రిషబ్ పంత్ ప్లేయింగ్ ఎలెవన్ లో కాకపోతే వీరిలో ఒకరికి జట్టులో చోటు దక్కుతుంది. మాంచెస్టర్ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఎవరికి ఛాన్స్ అనేది ప్రశ్నగా మారింది. వాస్తవానికి, పిచ్ మీద గడ్డి ఉంది. అంటే ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ నుంచి సహకారం దొరుకుతుంది. కానీ సుందర్ మూడవ టెస్ట్‌లో బాగా రాణించాడు. దీనిని మనం విస్మరించలేము. కనుక సుందర్ ప్లేయింగ్ లెవన్ లో చోటు దక్కించుకుంటే శార్దూల్ కు మరోసారి నిరాశే.ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఓ మ్యాచ్ ఇన్నింగ్స్ లో 10కి 10 వికెట్లు తీసిన ఘనత అన్షుల్ కంబోజ్ సొంతం. ఇంగ్లాండ్ లో ఆటగాళ్ల గాయాలు, ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ యువ ఫాస్ట్ బౌలర్‌కు అరంగేట్రం చేసే అవకాశం దొరుకుతుందని మాజీ క్రికెటర్లు సైతం భావిస్తున్నారు. ఆకాష్ దీప్ మ్యాచ్ ఫిట్‌గా లేకపోతేనే కంబోజ్ ప్లేయింగ్ లెవన్ లో భాగమవుతాడు. ఆకాష్‌దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉంటే, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం వాయిదా పడుతుంది. నాల్గవ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ అంచనా:యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), జడేజా, శార్దూల్ ఠాకూర్/ వాషింగ్టన్ సుందర్, సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా , అన్షుల్ కంబోజ్/ ఆకాష్‌దీప్.

## మూడో పేసర్‌గా టీమిండియాలోకి అరంగేట్రం..!!

భారత వర్ధమాన ఏస్ పేసర్ అన్షుల్ కాంభోజ్ లక్కు తలుపు తట్టినట్లుగానే ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్ తో ప్రారంభమయ్యే నాలుగో టెస్టులో తను టెస్టు అరంగేట్రం చేయడం ఖాయంగా కనపడుతోంది. ఆ మ్యాచ్ ఆడితే, టీమిండియా తరపున తన తొలి మ్యాచ్ కానుంది. సడెన్ గా ముగ్గురు పేసర్లు గాయపడటంతో అన్షుల్ కు టీమిండియాలోకి ఎంట్రీ సులభమైంది. తొలుత అర్షదీప్ సింగ్ నెట్ లో గాయపడటంతో నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఆకాశ్ దీప్ తొడ కండరాల గాయంతో అసౌకర్యంగా ఉండటంతో అతను మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు లో జరిగే నాలుగో టెస్టులో ఆడటం డౌట్ గా మారింది. మూడో టెస్టులో కీలక మూడు వికెట్లు పడగొట్టిన పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి.. గాయంతో మొత్తానికి సిరీస్ కు దూరం కావడం కూడా అన్షుల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసింది. శనివారమే జట్టుతో చేరిన అన్షుల్.. ఆదివారం మాంచెస్టర్ ఫుట్ బాల్ టీమ్ తో ఆడిన భారత జట్టులో సభ్యునిగా ఉన్నాడు. ఇక సోమవారం జరిగిన ట్రైనింగ్ సెషన్లో తీవ్రంగా కసరత్తు చేశాడు. ముఖ్యంగా కొత్తబంతితో ముమ్మరంగా సాధన చేసి, సరైన లైన్ అండ్ లెంగ్త్ లో బౌలింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లతోపాటు పేసర్లు జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ లతో ముచ్చటించాడు. అలాగే కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్ కు బౌలింగ్ కూడా చేస్తూ, చాలా బిజీగా కనిపించాడు. దీంతో తను నాలుగో టెస్టులో ఆడటం ఖాయంగా మారిందని చెప్పవచ్చు.తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆకాశ్ దీప్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాల్గొన్నాడు. ఆ తర్వాత కాసేపు బౌలింగ్ చేస్తూ కనిపించాడు. కాసేపు బౌలింగ్ చేసినప్పటికీ, అతను కాస్త అసౌకర్యంగా కనిపించాడు. అలాగే ప్రసిధ్ అప్పుడప్పుడు ప్రాక్టీస్ చేసినప్పటికీ, తను జట్టు ప్రణాళికల్లో ఉన్నట్లు కనిపించలేదు. దీంతో నాలుగో టెస్టుకు వీరిద్దరూ దూరమవడం ఖాయంగా కనిపిస్తోంది. భారత బౌలింగ్ దళాన్ని పరిశీలించినట్లయితే జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ కచ్చితంగా ఆడనున్నారు. వీరికి తోడుగా అన్షుల్ అరంగేట్రం ఖాయంగా కనిపిస్తోంది. అయితే పిచ్ స్వభావాన్ని పట్టి, కుల్దీప్ యాదవ్ ను తీసుకునే అవకాశముంది. మరోవైపు నాలుగో పేసర్ కావాలనుకుంటే వాషింగ్టన్ సుందర్ ను తప్పించి, అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ను ఆడించే అవకాశాలను తోసిపుచ్చ లేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది.





# టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలం

**సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ**
**12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు**
**డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి అమలయ్యే అవకాశం**
**ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం**

టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచిస్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్-1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ 2027-29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సంజోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లతో మూడు సంవత్సరాలకు రెండు సార్లు ట్రై సిరీస్ ఆడించేలా కూడా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు డివిజన్ -1లో ఉండే అవకాశం ఉంది. డివిజన్ -2లో పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌తో పాటు ఐర్లాండ్, అఫ్ఘనిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్ -2లో ఉండనున్నాయి. అయితే ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లాలంటే 12 ఐసీసీ ఫుల్ మెంబర్స్‌లో 2/3వ వంతు మద్దతు కచ్చితంగా కావాలి. సింగపూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో రాబోయే మూడు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండే ఆతిథ్యం ఇవ్వనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. రానున్న డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్‌లో నిర్వహించాలని కోరినప్పటికీ అది నెరవేరలేదు. ఈ సమావేశంలోనే టీ20 ఛాంపియన్స్ లీగ్/ వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌పై కూడా చర్చలు జరిగినా ఇంకా పూర్తి స్థాయిలో అధికారిక ప్రతిపాదన రాలేదు.

# ఆసక్తికరమైన గణాంకంలో ముందున్న జడేజా, కేఎల్ రాహుల్




భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టులో కీలక ఆటగాళ్లుగా ఉన్న రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ ఒక ఆసక్తికరమైన గణాంకంలో ముందున్నారు. ప్రస్తుత భారత టెస్ట్ జట్టులోని ఆటగాళ్లలో ఇంగ్లాండ్‌పై అత్యధిక టెస్టు పరుగులు సాధించిన జాబితాలో ఈ ఇద్దరు టాప్-2లో నిలిచారు. ఇది వారిద్దరి నిలకడైన ప్రదర్శనకూ, ఇంగ్లాండ్ గడ్డపై వారి పోరాట పటిమకూ నిదర్శనం. భారత టెస్ట్ జట్టులో రవీంద్ర జడేజా కేవలం బౌలర్‌గా మాత్రమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ తన విలువను నిరూపించుకుంటున్నారు. ముఖ్యంగా గత కొన్ని సిరీస్‌లుగా అతను బ్యాటింగ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఇంగ్లాండ్‌పై జడేజా టెస్టుల్లో నిలకడగా పరుగులు సాధిస్తూ వస్తున్నాడు. దిగువ ఆర్డర్‌లో వచ్చి జట్టుకు ఎన్నో కీలకమైన పరుగులు అందించాడు. అతని బ్యాటింగ్ టెక్నిక్, ఒత్తిడిలో నిలబడే సామర్థ్యం ప్రశంసనీయం. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా జడేజా బ్యాట్‌తో చాలా కీలకమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో, భారతదేశం విజయం కోసం 193 పరుగులు ఛేదించాల్సి ఉండగా, 112 పరుగులకే 8 వికెట్లు కోల్పోయినప్పుడు, జడేజా ఒంటరి పోరాటం చేసి 61 పరుగులు (నాటౌట్) సాధించాడు. ఇది అతని పోరాట పటిమకు నిదర్శనం. ఇంగ్లాండ్ గడ్డపై 1000 టెస్ట్ పరుగులు పూర్తి చేయడానికి జడేజా కేవలం 58 పరుగుల దూరంలో ఉన్నాడు, తద్వారా సర్ గార్ఫీల్డ్ సోబర్స్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడుకేఎల్ రాహుల్ గత కొన్నేళ్లుగా భారత టెస్ట్ జట్టులో కీలకమైన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఓపెనర్‌గా, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా అతను తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇంగ్లాండ్‌పై రాహుల్ టెస్టుల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ గడ్డపై అతని బ్యాటింగ్ చాలా మెరుగుపడింది. బంతిని ఆలస్యంగా ఆడటం, సరైన షాట్ ఎంపిక చేసుకోవడం అతని బలాలు. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో కూడా రాహుల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో 375 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్‌లో టెస్టుల్లో 1000 పరుగులు సాధించిన నాల్గవ భారతీయుడిగా నిలవడానికి కేఎల్ రాహుల్ కేవలం 11 పరుగుల దూరంలో ఉన్నాడు. గతంలో సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. నిజానికి, ఈ ఇద్దరు ఆటగాళ్లు ప్రస్తుత టీం ఇండియా జట్టులో ఇంగ్లాండ్ పై అత్యధిక టెస్ట్ పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో టాప్-2లో ఉన్నారు. అదే సమయంలో, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ కూడా అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. కాబట్టి మాంచెస్టర్ టెస్ట్ తర్వాత ఈ జాబితాలో ఏ ఆటగాడు ముందుకు వస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం, రవీంద్ర జడేజా ఇప్పటివరకు ఇంగ్లాండ్ పై 1358 పరుగులు చేశాడు. ఇది అతన్ని ఈ జాబితాలో అగ్రస్థానానికి తీసుకువచ్చింది. అతని తర్వాత, కేఎల్ రాహుల్ 1330 పరుగులతో రెండవ స్థానంలో ఉండగా, రిషబ్ పంత్ (1206 పరుగులు), శుభ్మాన్ (1199 పరుగులు), యశస్వి జైస్వాల్ (945 పరుగులు) కూడా ఈ జాబితాలో ఉన్నారు. మాంచెస్టర్ టెస్ట్‌లో, ఇద్దరు ఆటగాళ్ళు ఈ రికార్డును తమ సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. తన ఆల్ రౌండ్ సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన జడేజా, ఈ జాబితాలో తన ఆధిక్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ముందుకు వస్తాడు. అదే సమయంలో, కేఎల్ రాహుల్ ఇటీవల బ్యాటింగ్‌లో మెరుగుపడటం, అతని సంయమనంతో కూడిన ఆట అతన్ని ఈ రేసులో బలమైన పోటీదారుగా చేస్తుంది. మాంచెస్టర్‌లో రాహుల్ జడేజాను వెనుకబడి ఉంచుతాడా లేదా జడేజా నంబర్-1గా ఉంటాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ చెరో 300 కి పైగా పరుగులు సాధించారు. రాహుల్ 3 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో 375 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉన్నాయి. అదే సమయంలో, రవీంద్ర జడేజా 3 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో 327 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను వరుసగా 4 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, టీం ఇండియా సిరీస్‌లో తిరిగి రావాలంటే, ఈ ఇద్దరు ఆటగాళ్ల బ్యాట్‌లు బాగా రాణించడం చాలా ముఖ్యం.



## మాంచెస్టర్‌లో టెస్ట్‌లో బుమ్రా ఆడతాడా?

బుధవారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. అయితే కీలక ఆటగాళ్లు గాయపడటంతో టీమిండియా తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బుమ్రా ఆడతాడా లేదా? ఆకాశ్ దీప్ గాయం నుంచి కోలుకున్నాడా? తుది జట్టు ఎలా ఉండబోతుంది? అనే ప్రశ్నలు అభిమానులకు తలెత్తుతున్నాయి. అయితే మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు మాట్లాడిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ .. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఈ టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అన్న ప్రశ్నపై అటు టీమ్ మేనేజ్‌మెంట్ గానీ, కెప్టెన్, కోచ్ ఎవరూ స్పందించలేదు. కానీ మీడియాతో మాట్లాడుతూ సిరాజ్ తనకు తెలియకుండానే అప్‌డేట్ ఇచ్చేశాడు. బుమ్రా మాంచెస్టర్ టెస్టులో తప్పకుండా ఆడతాడని చెప్పుకొచ్చాడు. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టం చేశాడు. ఇదే సమయంలో గాయపడ్డ ఆకాశ్ దీప్ పూర్తిగా కోలుకున్నాడా? లేదా అన్న ప్రశ్నకు సైతం సిరాజ్ బదులిచ్చాడు. అతడు ఇప్పుడిప్పుడే మళ్లీ బౌలింగ్ చేస్తున్నాడని.. ఫిజియోలు పరీక్షించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. పిచ్, జట్టు అవసరాల దృష్ట్యా మాంచెస్టర్ టెస్ట్‌కు తుది జట్టు ఎంపిక ఉంటుందని సిరాజ్ అన్నాడు. కాగా నితీశ్ కుమార్ రెడ్డి గాయంతో దూరం కాగా.. అతడి ప్లేసులో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఆకాశ్ దీప్ ప్లేసులో అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ లెవెన్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. కరుణ్, సాయి సుదర్శన్‌లలో ఒకరు తుది జట్టులో ఉండనున్నారు. జులై 23న మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

నాలుగో టెస్ట్ కోసం భారత జట్టు ఇదే..
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్‌దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్.

## భారత్ మమ్మల్ని చూసి భయపడుతోంది

### హ్యారీ బ్రూక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు


భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎప్పటిలాగే భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా టెస్ట్ మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే మాట్లాడటం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడే ఆటగాడిగా పేరున్న హ్యారీ బ్రూక్.. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇండియా మమ్మల్ని చూసి భయపడుతుంది' అని అన్నాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ఈ వ్యాఖ్యలు భారత్ అభిమానుల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి.ఈ విషయంపై హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. "ఇకపై మేము మంచి పిల్లల్లా మైదానంలో ప్రవర్తించం. క్రికెట్ గౌరవాన్ని కాపాడాలని మేము ప్రయత్నించాం. కానీ భారత ఆటగాళ్లు మా జట్టు ఆటగాళ్లను టార్గెట్ చేసి దాడి చేశారు. దాన్ని మేము డ్రెస్సింగ్ రూమ్ నుంచి చూశాం. దీని తర్వాత మరుసటి రోజు మేము ఏమి చేయాలో నిర్ణయించుకున్నాం. చివరి ఇన్నింగ్స్‌లో భారత్ వైపు దూసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. మా ప్రవర్తన కారణంగా భారత జట్టు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. అది తక్కువ స్కోరైనప్పటికీ, పిచ్ బ్యాటింగ్ చేయడానికి కష్టంగా ఉంది. దీని వల్ల భారత ఆటగాళ్లు నిలబడలేక తమ వికెట్లు కోల్పోయారు. దీని ద్వారా మేము గెలిచాం. ఈ సిరీస్‌లో మేము ఆడే అన్ని మ్యాచ్‌లు చివరి రోజు, చివరి గంట వరకు వెళ్తున్నాయి. చాలా మంది మమ్మల్ని ఈ సిరీస్ చాలా అద్భుతంగా ఉందని అభినందిస్తున్నారు." అని హ్యారీ బ్రూక్ పేర్కొన్నారు. "నాతో మాట్లాడిన చాలా మంది వారు చూసిన వాటిలో లార్డ్స్ మ్యాచ్ అత్యుత్తమమైనది అని చెప్పారు. కాబట్టి మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం మేము చాలా ఎదురుచూస్తున్నాం. క్రికెట్‌లో ఎప్పుడూ మైదానంలో 11 మంది ఆటగాళ్లకు, ఇద్దరు ఆటగాళ్లకు మధ్యే పోరాటం. ఇలాగే క్రికెట్ పెరిగింది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా మాకు చాలా పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి కారణం మమ్మల్ని చూసి వారు భయపడటమే. మేము చాలా పెద్ద లక్ష్యాన్ని చేరుకోగలమని వారు భావించారు. ఇది మాకు అనుకూలంగా మారింది. దీని ద్వారా మా ఆత్మవిశ్వాసం పెరిగింది" అని హ్యారీ బ్రూక్ చెప్పాడు.

# విశ్వజ

# వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు, వీటితో కూడా బెనిఫిట్స్!




వర్షాకాలంలో సీజనల్ డిసీజెస్ దాడి చేస్తాయి. వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే రోగాల నుండి కాపాడుకోవడానికి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడం చాలా అవసరం. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మన ఇమ్యూనిటీని ఏ విధంగా పెంచుకోవాలి? ఈ సీజన్లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసే ఆహారాలు ఏమిటి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. వర్షాకాలంలో ఇమ్యూనిటీ కోసం ఆహారాలు వర్షాకాలం తరచుగా అనేక ఆరోగ్య సమస్యలను తీసుకువస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాల పైన దృష్టి సారించడం చాలా అవసరం. విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం శరీరాన్ని అనేక రోగాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఈ సమయంలో మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. వర్షాకాలంలో విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. విటమిన్ %జ% దాని రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. నారింజలు, బత్తాయి మరియు నిమ్మ వంటి సిట్రస్ పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు. ఇవి మీ రోజువారీ ఆహారంలో చేర్చడం సాధారణ జలుబు మరియు ఫ్లూ నుండి మీ శరీరాన్ని కాపాడుతుంది. ఆకుకూరలు, కూరగాయలను ఎంచుకోండి.. పాలకూర, బచ్చలి కూర మరియు పచ్చి అరటికాయలు వంటి ఆకు కూరగాయలు ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి విటమిన్లు %ూ, జ%, మరియు %ఖ% ను అందిస్తాయి. ఇవి బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి కీలకంగా పనిచేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో ఈ కూరగాయలను చేర్చడం మన ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. తగినంత నీరు త్రాగండి.. సరైన హైడ్రేషన్ మంచి ఆరోగ్యాన్ని నిర్వహించడానికి కీలకం. తగినంత నీరు త్రాగడం శరీరం నుండి విషాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. తగినంత నీటితో పాటు, హర్బల్ టీలు మరియు సూప్‌లు వర్షాకాలంలో కూడా ప్రయోజనకరంగా ఉంటాయి, వేడి మరియు హైడ్రేషన్‌ను అందిస్తాయి. అల్లం మరియు వెల్లుల్లిని చేర్చండి.. అల్లం మరియు వెల్లుల్లి సహజ యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిని సులభంగా ఆహారంలో చేర్చుకుంటే మంచిది. అల్లం వెల్లుల్లి రుచిని మాత్రమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. ప్రొబయోటిక్స్‌ను తీసుకోండి... ప్రొబయోటిక్స్ గట్ ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, ఇది రోగనిరోధక శక్తి పెంచడానికి దోహదం చేస్తుంది. పెరుగు ప్రొబయోటిక్స్ యొక్క గొప్ప వనరు. దీన్ని మీ ఆహారంలో చేర్చడం జీర్ణశక్తికి మరియు రోగనిరోధక శక్తి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జంక్ ఫుడ్‌ను నివారించండి... ప్రాసెస్ చేసిన ఆహారాలు కాలక్రమేణా రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. వర్షాకాలంలో జంక్ ఫుడ్ తీసుకోవడం పరిమితం చేయడం మంచిది. బదులుగా, అవసరమైన పోషకాలను అందించే సంపూర్ణ ఆహారంపై దృష్టి పెట్టండి.



## ప్రతీరోజూ 7గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవటం వలన ఏం జరుగుతుంది?

నిద్ర... మానవ జీవితంలో అతి ముఖ్యమైన భాగం. ప్రతిరోజు ఎనిమిది గంటలు నిద్ర లేకపోతే మనిషి ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతిరోజు అవసరమైనంత నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చాలామంది అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండి ఎప్పుడో పడుకుంటారు. వారు కనీసం 7గంటల పాటు కూడా నిద్రపోరు. అయితే దాని ప్రభావం వారి శరీరం పైన పడుతుందనే విషయాన్ని వారు గమనించరు. కానీ ఇది నిజం. 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే జరిగేదిదే ప్రతిరోజు ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోయిన వారిలో రకరకాల సమస్యలు వస్తాయి. శారీరక, మానసిక సమస్యలతో వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో కూడా సమయం దొరకడం లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే అతనికి అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు దానం, కడియంకు బిగ్ షాక్ ఇచ్చిన రేవంత్ రెడ్డి తక్కువ సమయం నిద్రపోతే ఆరోగ్యానికి హాని ఏడు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే అది మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం 7 గంటల సమయం కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తి వేగంగా బరువు పెరుగుతారు. నిద్ర చక్రంలో ఆటంకాలు ఏర్పడతాయి. ఇవి మానసిక రుగ్మతలకు కూడా కారణమవుతాయి. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల వారిలో ఒత్తిడి, టెన్షన్ పెరుగుతుంది. డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. సరిపోను నిద్రపోతే శరీరం రిపేర్ 7 గంటలకంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు ఉదయం తాజా అనుభూతిని చెందరు. శరీరంలో అలసట అలాగే ఉంటుంది. రాత్రి సమయంలో నిద్ర పోయినప్పుడు మన శరీరంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు రిపేర్ చేయబడతాయి. సరిగ్గా నిద్రపోని వారిలో శరీరం రిపేర్ కాదు. ఫలితంగా అనారోగ్యం వస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పోవు. నిద్రలేమితో వచ్చే రోగాలివే శరీరంలో విషపదార్థాలు చేరడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతోపాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఫలితంగా ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఉరుకుల పరుగుల జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈరోజు ఏడు నుంచి ఎనిమిది గంటలసేపు కచ్చితంగా నిద్ర పోవాలి.

# 'సామాన్య శాస్త్రానికి' తను ఒక మారు పేరు!



సైన్స్‌ను సామాన్యుల దగ్గరికి తీసుకుపోవడానికి 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి ఫాల్కి. 'సైంటిఫిక్ స్టోరీ టెల్లర్'గా దేశవిదేశాల్లో పేరు తెచ్చుకున్న జాహ్నవి సైన్స్‌కు సంబంధించిన డాక్యుమెంటరీలు తీసింది. పుస్తకాలు రాసింది. 'అడగడం' 'తెలుసుకోవడం' అనే ప్రక్రియ జాహ్నవికి ఎంతో ఇష్టమైనది. ఆమెకు బాగా నచ్చే మాట.. రైట్ క్వశ్చన్. రిసెర్చ్ వర్క్ నుంచి కెరీర్‌కు సంబంధించి డైరెక్షన్‌ను మార్చుకోవడం వరకు 'రైట్ క్వశ్చన్' అనేది ఆమెకు ఎంతో ఉపయోగపడింది. అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరకు తీసుకెళ్లింది. అక్కడ భారతదేశ శాస్త్ర సాంకేతిక చరిత్రను అధ్యయనం చేసింది. ఆ చరిత్రపై బాగా ఇష్టాన్ని పెంచుకుంది. తాను తెలుసుకున్న విషయాలను, తన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవడానికి వివిధ మాధ్యమాలను ఎంచుకుంది. 'బాంబే యూనివర్శిటీ'లో సివిక్స్ అండ్ పాలిటిక్స్ చదువుకున్న జాహ్నవి 'జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'లో సైన్స్ అండ్ టెక్నాలజీ హిస్టరీలో డాక్టరేట్ చేసింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం ద్వారా సామాజిక కోణంలో సైన్స్‌ను అర్థం చేసుకుంది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే 'సైన్స్ అనేది ఒంటరి కాదు' సైన్స్‌ను ప్రభావితం చేసే అంశాలు సమాజంలో ఎన్నో ఉంటాయి. ఆ అంశాలకు సైన్స్‌కు మధ్య ఉండే అంతః సంబంధాన్ని లోతుగా అధ్యయనం చేసింది. 'ఆటోమిక్ స్టేట్ బిగ్ సైన్స్ ఇన్ ట్వంటీయత్ సెంచరీ ఇండియా సైన్స్' పుస్తకం జాహ్నవికి ఎంతో పేరు తెచ్చింది. 'కీ కాన్సెప్ట్స్ ఇన్ మోడ్రన్ ఇండియన్ స్టడీస్'కు కో%--%ఎడిటర్‌గా వ్యవహరించింది. 'సైక్లోట్రాన్' పేరుతో సైన్స్ డాక్యుమెంటరీ తీసింది. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కథలు చెప్పడం తనకు ఇష్టమైన పని. 'మెనూ గురించి తెలుసుకోవాలంటే మనం మొదట ఉండాల్సింది టేబుల్ దగ్గర' అంటున్న జాహ్నవి 'సైన్స్' అనే మెనూ గురించి తెలుసుకోవడానికి 'సైన్స్ గ్యాలరీ' అనే టేబుల్ దగ్గరికి ప్రజలను తీసుకువస్తుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ ఫ్యాకల్టీగా పనిచేసిన జాహ్నవి 2018లో 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ఫౌండింగ్ మెంబర్‌గా నియమితురాలైంది. ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచానికి కాస్త దూరంగా.. సృజనాత్మకంగా ఆలోచించేలా, ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'మ్యూజియం' వాతావరణం ఆమెకు కొత్త కాదు. 'సైన్స్ మ్యూజియం లండన్' ఎక్స్‌టర్నల్ క్యురేటర్‌గా పనిచేసి ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది. 'మా టార్గెట్ ఆడియెన్స్ పదిహేనేళ్ల పైబడిన వారు అయినప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లపై కూడా దృష్టి సారిస్తాం. అంతరిక్షానికి సంబంధించి సమకాలీన, భవిష్యత్ విషయాలపై దృష్టి పెట్టేలా గ్యాలరీ తోడ్పడుతుంది' అంటుంది జాహ్నవి. శాస్త్రీయ విషయాలతో యువత మమేకం కావడానికి డిజిటల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'బ్రేకింగ్ ది వాల్స్ బిట్వీన్ సైన్స్ అండ్ కల్చర్' శీర్షికతో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ గ్యాలరీకి కూడా మంచి స్పందన వచ్చింది. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ జాహ్నవిని హ్యూమానిటీస్ విభాగంలో 'ఇన్ఫోసిస్ ప్రైజ్'తో సత్కరించింది. సైన్స్‌ను జాహ్నవి అర్థం చేసుకున్న కోణాన్ని, చేపడుతున్న కార్యక్రమాలను ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ప్రశంసించింది.

# రోగనిరోధక శక్తి మరియు జీర్ణక్రియ కోసం లవంగం నీటి ఆరోగ్య ప్రయోజనాలను అన్వేషించండి



ప్రతీ ఇంటా లవంగాలు తప్పని సరిగా ఉంటాయి. వంట ఇంటి మసాలా దినుసుల్లో వినియోగించే ఈ లవంగాలు ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం లవంగాలు అద్భుతమైన ఔషధం. లవంగాలు నేరుగా తీసుకోవటం లేదా ఘాటు ఎక్కువగా ఉంటే నీటిలో వేసుకొని తాగటం వలన మంచి ప్రయోజనాలు ఉంటాయి. పలు రోగాలను నయం చేసే గుణం లవంగాలకు ఉంది. ఆరోగ్య పరంగా లవంగాల ద్వారా వచ్చే ప్రయోనాల గురించి ఆయుర్వే వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నిత్యం లవంగాల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఆహారాన్ని జీర్ణాశయం సులభంగా జీర్ణం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జీర్ణాశయ గోడలను సంర క్షిస్తుంది. దీంతో అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. లవంగాలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల లవంగాల నీళ్లను తాగితే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్ గుణాలు సైతం ఉంటాయి. లవంగాలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. %ూశ్రీంశీ =ఘుఐ% రోజూ చపాతీ తింటే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే.. జాగ్రత్త మరి..!! లవంగాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యం గా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అధ్యయనాల ప్రకారం లవంగాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. లవంగాల్లో నైజెరిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు లవంగాల నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. సీజనల్ గా వచ్చే రోగాల నుంచి బయట పడవచ్చని సూ చిస్తున్నారు. ఇలా.. లవంగాల నీళ్ల ను తీసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు.

# వేగంగా బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఈ అలవాట్లను పాటించండి!!



ప్రస్తుతం సమాజంలో చాలామంది ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన సమస్య ఊబకాయం. విపరీతంగా బరువు పెరిగి, బరువు తగ్గక ఇబ్బందులు పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. బరువు తగ్గడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా మారడంతో చాలామంది నిరుత్సాహానికి గురవుతున్నారు. అయితే బరువు తగ్గాలి అనుకునే వారు రోజువారీ సరైన దినచర్యను పాటించాలని ఫిట్నెస్ నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు కొన్ని అలవాట్లను తప్పనిసరిగా అలవర్చుకోవాలని, ఉదయాన్నే లేవగానే ఈ అలవాట్లను పాటించటం వల్ల వేగంగా బరువు తగ్గడం సాధ్యమవుతుందని చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచిన వెంటనే పళ్ళు తోముకోకుండానే ఒక గ్లాసు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. పరగడుపున ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. యోగా కారణంగా మానసిక ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా, బరువు కూడా బాగా తగ్గుతుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే మార్నింగ్ వాకింగ్ చేయడం అలవాటు చేసుకున్న వారు బరువు బాగా తగ్గడానికి అవకాశం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం నడవడం వల్ల శరీరంలో కేలరీలు ఖర్చవుతాయి. దీంతోపాటు సంతోషకర హార్మోన్ల ఉత్పత్తి జరుగుతుంది. ఇది మీ బరువు తగ్గడంతో పాటు, ఆరోగ్యంగా ఉంచేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి. దీంతో ఊబకాయం సమస్య నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంది. అంతేకాదు ఉదయం పూట ఆరోగ్యకరమైన ఆహారాన్ని అల్పాహారంగా తీసుకోవాలి. నూనెలో ముంచి తీసిన పదార్థాలకు స్వస్తి పలకండి. బరువును నియంత్రణలో ఉంచే, పోషకాలు సమృద్ధిగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మంచి ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మిమ్మల్ని బరువు తగ్గేలా చేస్తాయి. ఇక ఈ అలవాట్లను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే వేగంగా బరువు తగ్గవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# తిరుమలలో వైకుంటం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

**తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం**

**అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం**

**ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ**

**టిటిడి పలుకీలక నిర్ణయాలు...వెల్లడించిన ఇవో, ఛైర్మన్**



తిరుమల,జులై 22 : తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ- నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు- వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించ నున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు- ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొ స్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీ కరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయిం చామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

## క్వార్జ్ కేసులో అక్రమాల పుట్ట

**మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం**

నెల్లూరు,జులై 22 : క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు- సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లుకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు- అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ- పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కనస్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు- పోలీసుల విచారణలో తేలింది.

## జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

అమరావతి,జులై 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయిం చాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనింది.

## పక్కాగా ఫసల్ బీమా యోజన అమలు

**పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించా**

**ఢిల్లీలో టిడిపి కార్యాలయ నిర్మాణం కోసం కృషి**

**టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



న్యూఢిల్లీ,జులై 22 : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు తీరుపై పార్లమెంట్‌లో ప్రస్తావించానని టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ప్రతి పంటకు బీమా ఉండాలని, పంట నష్టం జరగకుండా చూడాలని కోరామని అన్నారు. వైసీపీ రైతు ప్రభుత్వమని చెప్పింది.. కానీ పూర్తిగా రైతులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం ఢిల్లీలో కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పంట బీమా క్లెయిమ్‌లో.. అత్యధికంగా 40 శాతం మంది రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని వివరించారు. మొత్తం రూ. 6,604 కోట్ల పెండింగ్ బీమా క్లెయిమ్స్‌లో.. ఆంధ్రప్రదేశ్ రైతులకే రూ.2,565 కోట్లు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. 2022 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 30 లక్షల మంది రైతులు బీమా కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాయలసీమ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అయ్యిందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో 4లక్షల మంది, అనంతపురంలో 3 లక్షలు, కడపలో 2 లక్షలు, సత్యసాయి జిల్లాలో 2 లక్షల మంది రైతులు పంట నష్ట బీమా పరిహారాన్ని పొందలేకపోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రబీ, ఖరీఫ్ పంటల సీజన్‌లో జగన్ ప్రభుత్వం రైతులని నిర్లక్ష్యం చేసిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఇకపోతే ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. దేశ రాజధానిలో టీడీపీ కార్యాలయం ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సూచించారని అన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాలా ఖట్టర్‌ను కలిశామని.. ఢిల్లీలో టీడీపీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ కార్యాలయం కోసం స్థల పరిశీలన జరిగిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గుర్తుచేశారు.

# త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

**ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**



నంద్యాల,జులై 22 : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

## ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీల గొడవ

**హరిహరవీరమల్లుపై బాలినేని ఫ్లెక్సీల తొలగింపు**

ఒంగోలు,జులై 22 : ప్రకాశం జిల్లా ఒంగోలులో మరోసారి ఫ్లెక్సీల రగడ రచ్చకెక్కింది. డిప్యూటీ- సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా సినిమా 'హరిహర వీరమల్లు' మూవీ ఫ్లెక్సీలను తొలగించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫోటోలతో హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు ఒంగోలులో ఏర్పాటు చేశారు. బాలినేని ఫోటోలతో ఏర్పాటు- చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ఫ్లెక్సీల తొలగింపును బాలినేని అనుచరులు తప్పుపట్టారు. మున్సిపల్ అధికారుల అనుమతి ఇవ్వటంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఫ్లెక్సీలను బాలినేని అనుచరులు యధాస్థానంలో ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బాలినేనికి పవన్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. బాలినేని జనసేనలో చేరికని గత కొంతకాలంగా టీడీపీ, జనసేన క్యాడర్ వ్యతిరేస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా తన ఫోటోలతో వీరమల్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించగా.. మున్సిపల్ అధికారుల అనుమతితో తిరిగి యధాస్థానంలో ఏర్పాటు- చేశారు.

## దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసు

**తదుపరి విచారణకు ఎస్సీఎస్టీ కోర్టు అనుమతి**

రాజమహేంద్రవరం,జులై 22 : వైకాపా ప్రభుత్వ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రమణ్యం కేసులో కదలిక వచ్చింది. అప్పట్లో ఈ హత్య సంచలనం రేపింది. వైకాపా నేత అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తదుపరి విచారణకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2022 మే 19న కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన వైకాపా నేత అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక బాధిత కుటు-ంబానికి పరిహారం అందజేయడంతో పాటు- న్యాయ సలహాలకు ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావును నియమించారు.

## కురళ కాంగ్రెస్‌లో థరూర్ వివాదం

**ఆయనను దూరం పెట్టామన్న మురళీధరన్**

**ఏ అధికారంతో ఈ ప్రకటన చేశారంటూ థశిథరూర్ ఎదురుదాడి**


తిరువనంతపురం,జులై 22 : కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఓ రకంగా ఆయనను దూరం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వెళ్తున్న తిరువనంతపురం ఎంపీ శశథరూర్‌కు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- మాజీ అధ్యక్షుడు కె.మురళీధరన్‌కు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. జాతీయభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా స్పందించాలంటూ శశిథరూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మురళీధరన్ గత ఆదివారంనాడు ఘాటుగా స్పందించారు. అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన క్రమంలో తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని నమ్మి దానిపై నిలబడ్డానని చెప్పారు. రాజకీయాలు అంటేనే పోటీ- అని, తనలాంటి వాళ్లు పార్టీని గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని అన్నారు. జాతీయ భద్రతకు తాను ఎప్పుడూ తొలి ప్రాధాన్యతనిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటు-ందని చెప్పారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా సురక్షితైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలన్నారు.



## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

### శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.





## హరిహరవీరమల్లు హీరోలు ఆ ఇద్దరే

### మనసు విప్పిన దర్శకుడు క్రిష్

ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు. ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కళ్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నెముక వంటి వారు. ఇక మరో వ్యక్తి నిర్మాత ఏఎం రత్నం.. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో దీన్ని నిర్మించారు. ఇలాంటి సామర్థం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. ఆయన అచంచలమైన నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. నాకెంతో ఉత్సాహాన్నిచ్చిన ప్రాజెక్ట్‌లలో ఈ సినిమా ఒకటి. ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది. దర్శకుడిగా మాత్రమే కాకుండా.. ఈ సినిమా కథను రూపొందించడంలోనూ ఎన్నో విషయాలు తెలుసుకున్నాను అని క్రిష్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్


రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌థమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ - అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.





## రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పతుంది

బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.




## మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

### ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.

## పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com